వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం 21 జూలై 2023



## దేశ్ కి నేత సీఎం కేసీఆర్ - బిఆర్ఎస్ తోనే ప్రజలకు మరింత భరోసా

జగిత్యాల బ్యూరో (20,23)వాయిస్ టుడే:ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున గ్రామ అభివృద్ధి ని చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు బిఆర్ఎస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని ప్రతి ఒక్క కార్యకర్త కు బిఆర్ఎస్ పార్టీ జెండానే శ్రీరామరక్ష అని అన్నారు.శ్రమించి పని చేసే ప్రతి కార్యకర్త కి తగిన గుర్తింపు ఉంటుందని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ వైపు పరుగులు పెడుతున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో, గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతున్న అన్నారు.ప్రజల ఆకాంక్ష మేరకు తము పాలన సాగిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో రాజకీయాలకు అతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందించి అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో సంబడ వర్గాలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఆయన అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.రాష్ట్ర సర్వ ముఖ అభివృద్ధి భవిష్యత్ తరాలకు మేలు జరిగేలా ముఖ్యమంత్రి కెసిఆర్ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల బీమా సదుపాయం కల్పించామన్నారు.ఆసరా పింఛన్, రైతుల కోసం రైతు బందు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంట్ పేదలకోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వంటి అనేక సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.



## సుద్దాల మల్లవ్వకు న్యాయం చేయాలని కరీంనగర్ నగరపాలక సంస్థ ఎదుటభారతీయ మజ్దూర్ సంఘ్ ఆందోళన

కరీంనగర్ టౌన్, జూలై 20 ( వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలోని గ్రంథాలయం వద్ద జీవన ఉపాధి కోసం టీ స్టాల్ నడుపుకుంటున్న నిరుపేద దళిత మహిళ సుద్దాల మల్లవ్వ ఆత్మహత్యాయత్నానికి కారకులైన కరీంనగర్ నగరపాలక సంస్థ సిబ్బంది, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని , బాధితురాలికి తగిన న్యాయం చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కన్వీనర్ పప్పుల సురేష్, కో కన్వీనర్ పసుల శ్రవణ్ డిమాండ్ చేశారు. సుద్దాల మల్లవ్వకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బి ఎం ఎస్ స్ట్రీట్ వెండర్స్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ నగరపాలక సంస్థ ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఇట్టి ఆందోళనలో పాల్గొన్న వారు మాట్లాడుతూ సుద్దాల మల్లవ్వ కరీంనగర్ గ్రంథాలయ సంస్థకు దగ్గరలో టి వ్యాపారం నిర్వహించి స్ట్రీట్ వెండర్ గా జీవనోపాధి పొందుతుందన్నారు. అయితే గ్రంథాలయ సంస్థకు సమీపంలో ఉన్న ఈ టీ కొట్టును తీసివేయాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ తరచుగా సుద్దాల మల్లవ్వను వేధిస్తున్నారని తెలిపారు, అంతేకాకుండా పొన్నం అనిల్ అధికార బలాన్ని ఉపయోగించిమున్సిపల్ సిబ్బందితో టీ కొట్టును అక్కడి ప్రాంతం నుండి తీయించి వేయించారని పేర్కొన్నారు. టీ కొట్టును తీయవద్దని సుద్దాల మల్లవ్వ బతిలాడిన మున్సిపల్ సిబ్బంది వినిపించుకోకుండా దౌర్జన్యంగా టీ స్టాల్ ను తొలగించడం జరిగిందన్నారు. జీవనోపాధి కోసం ఉన్న టీ కొట్టును తొలగించడంత బాధను తట్టుకోలేక సుద్దాల మల్లవ్వ ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిందని చెప్పారు. అందుకే సుద్దాల మల్లవ్వ ఆత్మహత్యాయత్నానికి కారణమైన మున్సిపల్ సిబ్బంది, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నాల అనిల్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని , బాధితరాలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బి ఎం ఎస్ జిల్లా శాఖ తరపున డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బి ఎం ఎస్ స్ట్రీట్ వేండర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క అరుణ్ కుమార్,నగర అధ్యక్షుడు ఎండి సుల్తాన్, మహిళా వీధి వ్యాపారస్తులు పాల్గొన్నారు.




## జులై 23న బహుజన్ సమాజ్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళా సదస్సు ను విజయవంతం చేయండి

**కరీంనగర్ జోనల్ మహిళా కన్వినర్ జన్ను స్వర్ణుప కరీంనగర్ జిల్లా అద్యక్షులు నల్లాల శ్రీనివాస్**

కరీంనగర్ జూలై 20(వాయిస్ టుడే )బహుజన్ సమాజ్ పార్టీ జోనల్ మహిళా కమిటీ ఆద్వర్యంలో బహుజన మహిళా సదస్సు ను నిర్వహిస్తున్నామని జోనల్ మహిళా కన్వినర్ జన్ను స్వర్ణుప అన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ ప్రెస్ భవన్ లో జిల్లా అద్యక్షులు నల్లాల శ్రీనివాస్ తో కలిసి పోస్టర్ ఆవిష్కరించిన వారు మాట్లాడుతూ కరీంనగర్ లో జోనల్ మహిళా కమిటీ ఆద్వర్యంలో జరిగే మహిళా సదస్సు వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మాట్లాడుతూ ఈ మహిళా సదస్సు కు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. .తెలంగాణ లో మహిళల కు క్షుడ సమానమైన వాటా రావాలంటే బిఎస్పీ వెంబడి నడవాలని ఆయన కోరారు .అదేవిధంగా రానున్న ఎన్నికలలో యాబై శాతం మహిళల కు అవకాశం కల్పించే పార్టీ కేవలం బిఎస్పీ మాత్రమేనని పేర్కొన్నారు . ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా కన్వినర్ సావనపెల్లి లక్ష్మీ మానకొండ్యుర్ అసెంబ్లీ మహిళా కన్వినర్ నిశాని సుమలత కరీంనగర్ అసెంబ్లీ మహిళా కన్వినర్ అనురాధ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కి బాలకిషన్ జిల్లా కార్యదర్శులు చొప్పదండి అసెంబ్లీ ఇంచార్జ్ కొంకటి శేఖర్ మంద రవిందర్ జిల్లా కమిటీ సభ్యులు మాంకాళి తిరుపతి బండపెల్లి శ్రీకాంత్ చొప్పదండి అసెంబ్లీ ఉపాద్యక్షులు మహ్మద్ షమీమ్ చొప్పదండి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భ్రుత్కురి కాంత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో బీజేపీ పోరుబాటను ఆపలేరు

**బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి**



కరీంనగర్, జులై 20 (వాయిస్ టుడే): బాటాసింగారంలో అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్లను పరిశీలించేందుకు వెళ్తున్న నూతన రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ని అరెస్టు చేయటం అప్రజాస్వామికమని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి మండిపడ్డారు. కమలదళ శ్రేణులను ఎక్కడికక్కడ అరెస్టు చేయటం దారుణమని వేణు విమర్శించారు. తాము టెర్రరిస్టులమా? లేకుంటే దేశద్రోహులమా? ప్రభుత్వ ఆస్తులను ఏమైనా ధ్వంసం చేశామా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ సర్కార్ అభద్రతాభావంతోనే అక్రమ అరెస్టులకు దిగిందన్నారు అని అన్నారు.

## సమస్యలు ఉంటే నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలి: ఏసీపీ తులా శ్రీనివాస్




పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ జూలై 20 (వాయిస్ టుడే): ప్రజలు సమస్యలుంటే నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాసరావు తెలియజేశారు. గురువారం గోదావరిఖని ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ.. చట్టాన్ని ఉల్లంఘించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి సరఫరా చేసినా, విక్రయించినా కేసులు తప్పవన్నారు. శాంతి భద్రతల పరిరక్షణే తమ ధ్యేయమని, ప్రజలు సమస్యలుంటే నేరుగా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయాలన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఏసీపీకి బదిలీపై వెళ్తున్న ఏసీపీ గిరిప్రసాద్, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లతో పాటు సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.




## పార్ట్ టైం స్వీపర్ల సేవలు క్రమబద్ధీకరణ చేసి వెట్టిచాకిరి నుండి విముక్తి చేయాలి

కరీంనగర్ టౌన్, జూలై 20 ( వాయిస్ టుడే): పార్ట్ టైమ్ స్వీపర్ల సేవలు క్రమబద్ధీకరణ చేసి వారిని వెట్టి చాకిరి నుండి విముక్తి చేయాలని డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రీంనగర్, కలెక్టరేట్ వద్ద పార్ట్ టైమ్ స్వీపర్ల రిలే నిరాహారదీక్షల శిబిరాన్ని సందర్శించిన డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి మాట్లాడుతూ గత నలభై ఏళ్లుగా సేవలందిస్తున్న పార్ట్ టైమ్ స్వీపర్లకు గౌరవ వేతనం పేరుతో కనీస వేతనాల చట్టం ప్రకారం కూడా కనీస వేతనాలు ఇవ్వకుండా ఎన్ని ప్రభుత్వాలు మారినా వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాతనైనా వారి సర్వీస్ క్రమబద్ధీకరణ చేస్తారని ఆశించారని, కాని ప్రభుత్వం కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసినప్పటికి చాలీచాలనీ గౌరవ వేతనంతో ఏళ్లుగా సేవలందిస్తున్న పార్ట్ టైమ్ స్వీపర్లను కనికరించలేదని కావున ఇప్పటికైనా పార్ట్ టైం స్వీపర్లను రెగ్యులరైజ్ చేయాలని,వారు సర్వీస్ లో చేరిన నుండి కనీస వేతనాలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## మీ తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరు

**–రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్**

జగిత్యాల జిల్లా బ్యూరో (జులై 20,23)వాయిస్ టుడే:కేంద్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి బాటసింగారం వద్ద డబుల్ బెడ్ రూం ఇళ్ళను ఇవాళ పరిశీలించాలని వెళ్తుండగా వారిని అక్రమంగా అడ్డుకొని అరెస్ట్ చేశారు.బీజేపీ నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కొందర్ని అదుపులోకి తీసుకున్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తు గురువారం రోజు జగిత్యాల జిల్లా కోరుట్ల లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బి ఆర్ యస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రతీసారి అధికార పార్టీకి ఇది అలవాటుగా మారింది. ప్రజాస్వామ్యంలో నిరసనలు చేసే హక్కు ప్రతిపక్షాలకు ఉంది, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే బాధ్యత మాపై ఉంటుంది. కానీ, కేసీఆర్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు, మమ్ముల్ని నిర్బంధించినంత మాత్రాన మా పోరాటం ఆగదు, మీ తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరు, అరెస్టులు మాకేం కొత్తకాదు. మీ తీరు మార్చుకోకపోతే ప్రజలే మిమ్మల్ని మార్చడం ఖాయం, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తా అని చెప్పి మోసం చేస్తున్న మీకు వారే తగిన బుద్ధి చెప్తారు, అరెస్ట్ చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలను వెంటనే బేషరుతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం వారితో పాటు బిజెపి వివిధ మోర్చల పదాధికారులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్డీవోగా వచ్చిన గురువును సన్మానించిన శిష్య బృందం



కరీంనగర్ జూలై 20(వాయిస్ టుడే )రెండు దశాబ్దాల క్రితం కరీంనగర్ యస్.ఈ.యస్. డిగ్రీ కాలేజీలో గురువు పాఠాలు భోధించి ప్రభుత్వ రెవిన్యూ శాఖలో ఉద్యోగం పొంది పదోన్నతిపై కరీంనగర్ ఆర్డీవో బాధ్యతలు స్వీకరించిన కుందారపు మహేష్, కాలేజీ శిష్యబృందం (పూర్వ విద్యార్థి బృందం) నేడు కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలుపారు. అనంతరం పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహేష్, మాట్లాడుతూ అధ్యాపకుని పనిచేసిన కరీంనగర్ కు పదోన్నతితో రావడం చాలా సంతోషంగా ఉందని, పాఠాలు బోధించిన గురువును మర్చిపోకుండా గుర్తుపెట్టుకుని శుభాకాంక్షలు తెలిపి సన్మానించినందుకు శిష్యబృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ.ఎస్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు ఎన్నం ప్రకాష్, బాలసంకుల నేతాజీ, రాచమల్ల రాజు, కండెం శ్రీధర్, కట్ల శ్రీధర్ రెడ్డి, నక్క బాలయ్య, యస్వాడ కృష్ణ, ఎస్కే పాష, ఎడ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.ద




## రాజకీయ అనుబంధ సంస్థతో పోలీసులు కలిసి పని చేయడం ఆక్షేపనీయం

**పోలీసు అధికారుల తీరుపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభ్యంతరం**

జగిత్యాల జిల్లా బ్యూరో (జూలై 20,23)వాయిస్ టుడే:రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు రాబోతున్న తరుణంలో అన్ని శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం ప్రధాన బాధ్యతని అటువంటి సమయంలో జగిత్యాల జిల్లా పోలీస్ అధికారులు రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత ఆధ్వర్యంలో నడుస్తున్న ఎల్ ఎం కొప్పుల సోషల్ ఆర్గనైజేషన్ తో కార్యక్రమాలు చేపట్టడాన్ని తప్పుపడుతున్నామని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం జగిత్యాలలోని ఇందిరా భవన్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సంఘం ఉద్యోగుల బదిలీల ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వానికి సూచించడంతో ఆ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. ఎన్నికల్లో రెవెన్యూ , పోలీసు శాఖలు ప్రధానమైనవని ప్రభుత్వ అధికారులు, రెవెన్యూ, పోలీసులు శాఖలు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉండగా ప్రజల్లో అపోహలు కలిగేవిధంగా జగిత్యాల జిల్లా పోలీస్ అధికారులు వ్యవహరిస్తున్నారని జీవన్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల నియామవళి అమలుకు రానున్న తరుణంలో అధికారుల బదిలీల ప్రక్రియ జరుగుతున్న సమయంలో పోలీసులు మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎల్ ఎం కొప్పుల సోషల్ ఆర్గనైజేషన్ తో ధర్మపురిలో ఆగస్టు 5 న జాబ్ మేళా నిర్వహించడం రాజకీయాలను ప్రభావితం చేస్తాయని దీన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. రాజకీయాలను ప్రభావితం చేసేలా పోలీసులు, సోషల్ సర్వీస్ సంస్థ తో కార్యక్రమం నిర్వహించడం నాలుగు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో చూడలేదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. స్వచంద సంస్థలు సేవా కార్యక్రమాలు చేపట్టడం వారి హక్కు అని పేర్కొంటూ సేవా కార్యక్రమాలు చేయవద్దని చెప్పడం లేదని, స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవడంపై తమకు ఎటువంటి అభ్యంతరాలు లేవని జీవన్ రెడ్డి తెలిపారు.

# గాఢ నిద్రలో విద్యాశాఖ:ఎస్ఎఫ్ఐ అరవింద్



కరీంనగర్ టౌన్, జూలై 20 ( వాయిస్ టుడే): ప్రైవేట్ పాఠశాలలో ఫీజులదోపిడీ ఒకపక్క ,ప్రభుత్వ పాఠశాలలో విరిగిన బల్లలు ఒకపక్క , అనుమతి లేని ప్రవేట్ జూనియర్ కళాశాల ఒకపక్క,సరిపడ అధ్యాపకులు లేని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఒక పక్క.ఎక్కడ ఎన్ని సమస్యలు ఉన్న విద్యా శాఖ మంచి మత్తు నిద్రలో సోయిలేకుంట నిద్రపోతున్నధని ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్ ద్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై 40 రోజులు అవుతుంది ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా విద్యార్థుల వద్దపుస్తకాలు , యూనిఫాంలు పేరిట విద్యా వ్యాపారమే లక్ష్యంగా యజమాన్యాలు వ్యవహరిస్తున్నా కానీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్నా కానీ వాటిని పర్యవేక్షించవలసిన డి ఈ వోలు ఆఫీసులలో కాలక్షేపం చేస్తూ పరిశీలించకుండా జీవోలు కూడా జారీ చేయకుండా పరోక్షంగా కార్పొరేట్ కనుసన్నలలో విద్యాధికారులు పనిచేస్తున్నారు , ఫీజులు నియంత్రణ లేదు. ఒక నర్సరీ విద్యార్థికి లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న పుస్తకాలు యూనిఫామ్ పేరిట15000 రూపాయలు నుండి అమ్ముతున్న పాఠశాలల పైన మరియు తోక పేర్లు తోని ఇంటర్నేషనల్ అని పేరు పెట్టుకుని తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు అయినా అధికారులకు ఈ సమస్యలు కనిపించవా? పుట్టగొడుగుల్లా ప్రైవేటు పాఠశాలలు పుట్టుకొస్తూ పర్మిషన్ లేకుండా కాని నడుపుతున్న పాఠశాల పైన వారి పైన చర్యలు తీసుకోకపోవడం లో ఆంతర్యమేమిటి? ప్రైవేట్ పాఠశాలల్లో అపార్ట్మెంట్లలో అద్దెకు తీసుకొని మరి నడుపుతున్నారు ఫైర్ సేఫ్టీ లేకున్నా,విద్యార్థులకు ఆడుకోవడానికి ,ప్రదేశం లేకుండా కానీ కనీసం పార్కింగ్ చేసుకుని జాగలేకున్నా ,గాని విద్యా వ్యాపారం ఏ విధంగా ఉందో మనం అర్థం చేసుకోవాలి. దీనిపైన విద్య అధికారులు స్పందించరు వాటిపైన కనీసం చర్యలు తీసుకోరు.ఇక ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అయితే అకాడమీల పేరుతోనే వాటికి జూనియర్ కళాశాలలో గుర్తింపు లేకున్నా గాని జూనియర్ కళాశాల నడుపుతూ ఒక్క ఇంటర్ ఫస్టియర్ విద్యార్థి వద్ద సుమారు లక్ష నుంచి 2 లక్షల లోపు ఫీజులు వసూలు చేస్తూ ఆకర్షణీయమైన అవకాశాలు ఉన్నాయంటూ తల్లిదండ్రులను మభ్యపెడుతూ వ్యాపారం చేస్తున్న కళాశాల పైన డిఐఈఓ (డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్) ఎందుకు చెలనం లేకుండా ఉన్నారు. కార్పొరేట్ శక్తులు రాజ్యమేలుతున్నాయి పుట్టగొడుగుల్లా ప్రవేట్ స్కూల్స్ కాలేజీలు పుట్టుకొస్తున్నాయి .వారికి ఏజెంట్లుగా రక్షకులుగా పనిచేయడంలో విద్యాధికారులు ముందున్నారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ఏం పాపం చేసినాయి వర్షం గట్టిగా వస్తే ఎప్పుడూ తల మీద పడుతుందో తెలియని పెంకాసులలో విద్యార్థులు చదువుకుంటున్నారు లేని మూత్రశాలలు లేని పాఠశాలలు జూనియర్ కళాశాలలు అనేకంగా ఉన్నాయి.బత్రుములు కడిగే స్కవేంజేర్ రారు మెయింటెనెన్స్ ఎవరిది లేదు . త్రాగే నీటిలో కూడా శుభ్రం లేకుండా పోయింది తినే తిండిలో నాణ్యత కరువైపోయింది. జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్న ప్రభుత్వం మాట అక్కడికే ఆగిపోయింది. విద్యార్థుల ఆరోగ్య సంక్షేమమే ప్రభుత్వ ఎజెండా అంటున్నా ప్రభుత్వం నిరూపణలో మాత్రం ఏ మాత్రం కూడా చేయడం లేదు.